నమస్తే తెలంగాణ
E-PAPER

# గిడ్డంగులను సద్వినియోగం చేసుకోవాలి

- నాబార్డ్ ప్రోగ్రాం అధికారి శ్యామ్‌కుమార్



మాట్లాడుతున్న నాబార్డ్ ప్రోగ్రాం అధికారి శ్యామ్‌కుమార్

త్రిపురారం, డిసెంబర్ 19: వ్యవసాయ గిడ్డంగులను రైతులు సద్వినియోగం చేసుకోవాలని నాబార్డ్ ప్రోగ్రాం అధికారి శ్యామ్‌కుమార్ అన్నారు. రాష్ట్ర గిడ్డంగుల అభివృద్ధి నియంత్రణ సంస్థ ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని పీఏసీఎస్‌లో మంగళవారం రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో ఆయన పాల్గొని మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు మార్కెట్‌లో ధర లేనప్పుడు గిడ్డంగుల్లో నిల్వ ఉంచుకోవాలన్నారు. నిల్వ ఉంచిన పంటలకు రుణాలు కూడా అందిస్తారని పేర్కొన్నారు. మార్కెట్‌లో మద్దతు ధర వచ్చినప్పుడు రైతులు తాము నిల్వ ఉంచిన ధాన్యాన్ని అమ్ముకునేందుకు పూర్తి సహకారం అందిస్తామన్నారు. నాబార్డ్ ద్వారా రైతులకు అందిస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. పీఏసీఎస్ చైర్మన్ జయరాంనాయక్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పెద్దదేవులపల్లి పీఏసీఎస్ చైర్మన్ నాగేందర్‌రెడ్డి, సీఈఓలు నర్సయ్య, ఉపేందర్, గోవర్ధన్, డీసీఓ ఆర్.కిరణ్‌కుమార్, సీనియర్ మేనేజర్ సురేశ్, అసిస్టెంట్ రిజిస్ట్రార్ మురళి, ఎన్‌డీసీ మేనేజర్ స్వచ్ఛభారతి, తరుణ్, డైరెక్టర్లు వెంకట్‌రెడ్డి, గాసిరాం, లక్ష్మా, సైదానాయక్, నాగేందర్ పాల్గొన్నారు.